


తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

వరంగల్...
బుధవారం సెప్టెంబర్ 11-09-2024

## అంటువ్యాధులు ప్రబలకుండా
# జాగ్రత్తలు తీసుకోవాలి

●విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చూడాలి...
●ఫిర్యాదుల పెట్టె ను స్వయంగా తెరచి ఫిర్యాదులను పరిశీలించిన కలెక్టర్...
●పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి...
●సకాలంలో సిలబస్‌ను పూర్తిచేసి ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి...
●జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా...



**తరంగాలు /నర్సంపేట ఆర్సీ :**వర్షాల సీజన్ కావడంతో విద్యార్థులకు అంటువ్యాధులు ప్రబలకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు.నర్సంపేట కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని విద్యార్థులు చదువుకునే తరగతి గదులు, భోజన శాల, వంటశాల, నిద్రించే గదులు, మరుగుదొడ్లు,తాగునీటి ప్లాంట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. టాయిలెట్ల వద్ద పరిశుభ్రత పాటించాలని అన్నారు.పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టె ను కలెక్టర్ స్వయంగా



2

# కిలాడి లేడీ అరెస్ట్



**తరంగాలు /వరంగల్ క్రైమ్:**ఔట్సోర్సింగ్ ఉద్యోగిని కొట్టి బలవంతంగా డబ్బులు లాక్కున్న కిలాడీ లేడిని మట్టేవాడ పోలీసుల అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బిల్ల సుమలత అనే మహిళ గత 15 సంవత్సరాల నుండి ఎంజీఎం లో ఔట్సోర్సింగ్ గా

2

# వీరనారి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



2

**తరంగాలు ప్రతినిధి/ హనుమకొండ :**సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.తెలంగాణ వీరనారి, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా

## పేదలను అభివృద్ధి చేయడమే
# ప్రభుత్వ లక్ష్యం

కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన
వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట** :ఐనవోలు మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ నందు ఐనవోలు మండల పరిధిలోని పలు గ్రామాలలోని కళ్యాణ లక్ష్మి, షాదిముభారక్ 91 మంది లబ్బిదారులకు సుమారు 91లక్షల 10వేల 556 రూపాయల విలువ గల చెక్కులతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 70 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు సుమారు 18 లక్షల 95వేల రూపాయల విలువ గల చెక్కులను టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే

2

## ఐలమ్మ పోరాట స్ఫూర్తితో
# దొరల పాలన అంతం



●ఐలమ్మ భావన నిర్మాణానికి ఎకరం స్థలం కేటాయింపు
●ఐలమ్మ పుట్టిన గడ్డకు ఎమ్మెల్యే కావడం ఆనందంగా ఉంది
●కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వం
●ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
●మహిళా శక్తి చాకలి ఐలమ్మ
●పోరాటాల గడ్డ పాలకుర్తి
●కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

**తరంగాలు ప్రతినిధి /పాలకుర్తి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విరోచితంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో తెలంగాణతో పాటు పాలకుర్తిలో దొరల పాలనను పాలకుర్తి ప్రజలు తిరుగుబాటు చేసి అంతం చేశారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన వర్ధంతి కార్యక్రమం సందర్భంగా మంగళవారం పాలకుర్తి ఐలమ్మ సెంటర్లో ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే యశస్వి రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ప్రదర్శించిన వీర తెలంగాణ వీధి

2

ఉమ్మడి వరంగల్ తరంగాలు

బుధవారం 11,సెప్టెంబర్ 2024

## అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

(మొదటి తరువాయి)

తెరచి ఫిర్యాదులను పరిశీలించారు. తరగతి గదిలోని డిజిటల్ క్లాస్ బోర్డును పరిశీలించి విద్యార్థులకు సిలబస్ ఎంత వరకు పూర్తి అయిందని ప్రశ్నించారు. ప్రధానంగా పాఠశాల పరిసరాలతో పాటు విద్యార్థులు నిద్రించే గదులు, టాయిలెట్లు, వంటశాలల్లో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున పాఠశాల ఆవరణలో నీరు చేరి దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, మంచినీటి ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ రక్షిత మంచినీరు అందించాలన్నారు. సకాలంలో సిలబస్‌ను పూర్తిచేసి ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు



సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, వార్డెన్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## కిలాడి లేడీ అరెస్ట్




(మొదటి తరువాయి)

మరియు గత రెండు సంవత్సరాల నుంచి పేషెంట్ కేర్ గా ఉద్యోగం చేస్తుంది. ఈ క్రమంలో మంగళవారం తన మధ్యాహ్నం షిఫ్ట్ విధులలో భాగంగా ఎంజీఎం బయోమెట్రిక్ వద్దకు వచ్చి తంబు పెడుతుండగా ఆలకుంట రాజమ్మ సదరు ఉద్యోగిని అయిన బిళ్ళ సుమలతను అడ్డుకొని రెండు లక్షల లంచం ఇస్తావా. ఇవ్వవా అంటూ ,ఈ జీవో తీసుకొచ్చింది నేను ఒకవేళ ఈ రెండు లక్షల రూపాయలు ఇవ్వకుంటే నిన్ను చంపేస్తానని చెప్తూ తను తెచ్చుకున్న చైనుతో ఇష్టం వచ్చినట్లుగా సదరు ఉద్యోగిని విచక్షణ రహితంగా కొడుతూ సదరు ఉద్యోగినికి అపెండిక్స్ ఆపరేషన్ అయి తొమ్మిది కుట్లు పడి బాధపడుతున్నా కూడా పొట్టపై చేతులతో ఇష్టం వచ్చినట్లు కొడుతూ ఆమె దగ్గర గల డబ్బులు 10వేల రూపాయలు లాక్కొని ఆమె వద్ద గల మొబైల్‌ను కిందపడి వేయడం జరిగింది. బాధితురాలు బిళ్ళ సుమలత దరఖాస్తు పై కేసు నమోదు చేయడం జరిగింది. మంగళవారం నిందితురాలైనటువంటి ఆలకుంట రాజమ్మను అరెస్టు చేసి ఆమె వద్ద నుండి వెయ్యి రూపాయలు, నేరానికి ఉపయోగించినటువంటి చైన్ ను స్వాధీన పరచుకొని,నిందితురాలని రిమాండ్ కు పంపించినట్లు ఏసిపి నందిరాం నాయక్ తెలిపారు.

---

యి)

## వీరనారి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



హన్మకొండ హంటర్ రోడ్డులోని చాకలి ఐలమ్మ విగ్రహానికి శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్ ప్రావీణ్య, సత్య శారదా దేవి తో కలిసి వరంగల్ ఎంపీ కడియం కావ్య పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజాస్వామిక పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ సేవలను, ఆమె ధైర్యసాహసాలను గుర్తుచేశారు. మహిళా చైతన్యానికి, సాధికారతకు, వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని అభివర్ణించారు. అనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనందరికి ఆదర్శమనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



(మొదటి తరువాయి)

మాట్లాడుతూ పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. అదే విధంగా మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్ కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రతిపక్షాలు చెప్పే చెప్పుడు మాటలు పట్టించుకోవద్దని,మీకు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకుని వస్తే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంథిని గ్రామంలో మోరి ఉప్పొంగగా రోడ్డు మార్గానికి ఇబ్బంది ఉండగా సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై పస్తాం శ్రీనివాస్ తన వంతు కర్తవ్యంగా తన సొంత నిధులతో క్లీన్ చేయించి నందుకు దారి పునరుద్ధం ఇచ్చినందుకు ఎమ్మెల్యే ఎస్ఐ ని సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టేస్కబ్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు, పలు గ్రామాల అధ్యక్షులు ఐనవోలు మండల పరిధిలోని జిల్లా, మండల, గ్రామ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



---

# ఐలమ్మ పోరాట స్ఫూర్తితో దొరల పాలన అంతం



(మొదటి తరువాయి)

నాటికను కళ్ళకు అద్దినట్టుగా కళాకారులు ప్రదర్శించడంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ భూ పోరాటం మరువలేనిదన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతి లను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. గడీల పాలనను అంతమొందించడంలో పాలకుర్తి ప్రజల్లో చైతన్యం ఉందని, అదే స్ఫూర్తితో దొరల పాలనను అంతమొందించారని తెలిపారు. కళాకారులందరికీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఐలమ్మ వర్ధంతి, జయంతి వేడుకలను నిర్వహించేందుకు ప్రభుత్వం 15 లక్షలు కేటాయించిందని తెలిపారు. ఐలమ్మ పేరున భవనం నిర్మించేందుకు ఒక ఎకరం స్థలాన్ని కేటాయించామని తెలిపారు. ఐలమ్మ పుట్టిన గడ్డకు ఎమ్మెల్యే కావడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పాలకుర్తి నియోజకవర్గం వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. ఐలమ్మ భూ పోరాట స్ఫూర్తితో పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని అన్నారు. గత పది ఏళ్లలో పాలకుర్తి నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు.



### మహిళ శక్తి చాకలి ఐలమ్మ
### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

ప్రజలను చైతన్యం చేసి దొరల ఆగడాలను ఎదిరించి తిరుగుబాటు చేయడంలో చాకలి ఐలమ్మ మహిళ శక్తిగా ఎదిగిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన వీర తెలంగాణ వీధి నాటికను తిలకించిన ఝాన్సీ రెడ్డి 1950లో ఉన్నామా 2024 లో ఉన్నామా అని ప్రశ్నించుకున్నారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలను కళ్ళకు కట్టినట్లుగా కళాకారులు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. పాలకుర్తి కి పోరాటాల గడ్డ అని పేరు ఉందని తెలిపారు. దొర గడీల పాలనను బద్దలు కొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. ఐలమ్మ పోరాట, ఆశయ స్ఫూర్తితో పాలకుర్తి ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాధ్యమని, విజయం సాధించామని అన్నారు. అమెరికా నుండి పాలకుర్తి ప్రజలకు సేవ చేసి పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే పాలకుర్తికి వచ్చామన్నారు



# పాత పద్ధతిలోనే సభ్యతాలు ఇవ్వాలి



**తరంగాలు ప్రతినిధి /వరంగల్** :రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిషనర్ ప్రియాంక ను వరంగల్, హనుమకొండ, ములుగు, జనగాం జిల్లాల మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ప్రియాంక ను కోరారు.ఈ మధ్యలో కొత్తగా ఇచ్చిన ఆదేశాల ప్రకారం వ్యక్తిగతంగా కుల దృవీకరణ పత్రం,గ్రామ కార్యదర్శి తో ధ్రువీకరణ పత్రం తీసుకువస్తేనే మెంబర్షిప్ ఇస్తామని చెప్పడం జరిగింది.ఈ విషయంలో వ్యక్తిగతంగా కుల ధ్రువీకరణ పత్రం, గ్రామ కార్యదర్శుల ద్వారా ధ్రువీకరణ పత్రాలు సాధ్యం కాదని పాత పద్ధతిలో నే సభ్యతాలు ఇవ్వాలని కోరారు. మరణించిన సభ్యులకు ఎక్స్గ్రేషియా వీలైనంత తొందరగా ఇవ్వాలని, అదేవిదంగా చేపల విత్తనాలు నాణ్యమైనవిగా ఉండే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షులు చొప్పరి సోమయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు సాదు రఘు , హనుమకొండ జిల్లా అధ్యక్షులు బుస మల్లేశం , జనగాం జిల్లా అధ్యక్షులు నీల రాజు,తదితరులు ఉన్నారు.

## మృతిని కుటుంబాన్ని పరామర్శించిన పాక్స్ ఛైర్మన్ కరుణాకర్ రావు



**తరంగాలు ప్రతినిధి /జఫర్గడ్:** మండల కేంద్రంలోని మగ్ధం తండా గ్రామంలో మంగళవారం రోజున భానోత్ శంకర్ నాయక్ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న పాక్స్ ఛైర్మన్ తీగల కరుణాకర్ రావు వారి భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## వీరనారి చాకలి ఐలమ్మ కు ఘన నివాళి

**తరంగాలు ప్రతినిధి/హనుమకొండ:**హనుమకొండ జిల్లా న్యూ శాయంపేటలోని వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరసయ్య ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం నుండి నిజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి రజాకారులను తరిమికొట్టడానికి వీరోచితంగా పోరాడి పేద పేదలకు భూమి పంపిణీ చేసిన చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాసంఘాల నాయకులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల మామిండ్ల చెన్నయ్య,బీటెక్ బాబు,సుధాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## వెంకట్ స్వామి గౌడ్ భౌతిక దేహానికి మోకుదెబ్బ నాయకుల నివాళి

**తరంగాలు /నర్సంపేట ఆర్సీ :** నర్సంపేట పట్టానానికి చెందిన బత్తిని వెంకట్ స్వామి గౌడ్ గుండె పోటుతో మంగళవారం స్వర్గస్తులయ్యారు.వెంకట్ స్వామి గౌడ్ భౌతిక దేహం పై గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెంకట్ స్వామి గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ఇంచార్జి సొల్టీ సారయ్య గౌడ్,మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్ , మాచర్ల సమ్మయ్య గౌడ్, గౌడ వెల్ఫేర్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గండి లింగయ్య గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, బూర అశోక్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

# వరద బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం




**తరంగాలు /తొర్రూరు:**వరద బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల చిన్న నరసయ్య ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రమాదవశాత్తు వరదలో పడి మృతి చెందాడు .దీంతో రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల నష్టపరిహారాన్ని ప్రకటించడంతో మంగళవారం ఆ చెక్కును నరసయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు.
వరదల కారణంగా మృతి చెందిన ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించిందన్నారు. వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. పంట నష్టంతో పాటు చనిపోయిన పశువులకు నష్టపరిహారం అందిస్తామన్నారు. నష్టపోయిన కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. నష్టపోయిన రైతులు అధైర్య పడద్దని, ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, తొర్రూరు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మేరుగు మల్లేశం గౌడ్,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మొగుళ్ల లింగన్న గౌడ్,నాయకులు తోలుపునూరి వెంకన్న,గండి మల్లయ్య,తునికి వెంకన్న,బానోతు హుస్సేన్, బోలగాని రమేష్,మద్దెల చిన్న సురేష్,గుండాల వెంకన్న, నాగార్జున,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవ సర్పంచ్ కథనాల పై స్పందించిన అధికారులు



**తరంగాలు/పర్వతగిరి:**ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నిక జరిగినట్లుగా సోమవారం వచ్చిన పత్రికా కథనాల విషయంపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం రోజు ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్,తహసీల్దార్ వెంకట స్వామి, ఎంపీవో పాక శ్రీనివాస్ చెరువు కొమ్ము తండ గ్రామ పంచాయతీ వద్ద విచారణ చేపట్టారు. ఈ సంబంధిత ధారావత్ బాలాజీ,ఇతర గ్రామ పెద్దలు ప్రజలందరి సమక్షంలో ఎలాంటి సర్పంచ్ ఎన్నిక విషయం మాట్లాడుకోలెదని, గ్రామానికి సంబంధించిన మూడు గుళ్ళు నిర్మించుటకు కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకుని విరాళాల ద్వారా సేకరించి నిర్మిస్తామని, మిగిలిన డబ్బులు ఇంటింటికీ పంచుతామని అంతే తప్ప నాకు ఎలాంటి పదవుల కోసం కాదని, ఎలాంటి అగ్రిమెంట్లు ఏవి చర్చించలేదని తెలుపుతూ వాంగ్మూలం తెలిపాడు .అయితే ఈ విషయాన్ని పై అధికారులకు తదుపరి చర్యల నిమిత్తం పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్, తహసీల్దార్ వెంకట స్వామి, ఎంపీవో పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి



వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**తరంగాలు ప్రతినిధి:వరంగల్** :భూమికోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ ప్రజల తెగువను,పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక చాకలి ఐలమ్మ అని, ఆమె ఆశయాలను కొనసాగించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. గురువారం వీరమాత చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా హన్మకొండ న్యూ శాయంపేట లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూద నాటి నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు ఎదురొడ్డి నిలిచి పోరాడిన యోధురాలని కొనియాడారు. నేటి యువతరం ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ మహిళా మృతి

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ సోమవారం రాత్రి సుమారు 12.00 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో కిస్టాపురం గ్రామానికి చెందిన పల్లా సైదమ్మ (55) దుర్మరణం పాలయ్యారు. గణేశ్ విగ్రహ ఊరేగింపును చూసిన తరువాత, సైదమ్మ నడుచుకుంటూ తన ఇంటికి వెళ్తుండగా అద్దంకి-నార్కెట్ పల్లి రహదారి ఎడమ ప్రక్కన వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. దామరచర్ల వైపు నుండి మిర్యాలగూడ వైపుకు వస్తున్న గుర్తు తెలియని వాహనం సైదమ్మను వెనుక నుండి అతి వేగంగా ఢీ కొట్టి పారిపోయింది. ఈ ప్రమాదంలో సైదమ్మ తలకు, కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతురాలి పెద్ద కుమారుడు పల్లా విజయ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనపై రూరల్ పోలీస్ మిర్యాలగూడ ఎస్ఐ మాట్లాడుతూ, వాహనం డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని, దర్యాప్తు కొనసాగుతున్నదని తెలియజేశారు.

# ఆత్మహత్యల నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత


## వరంగల్ ఎంపీ కడియం కావ్య.




**తరంగాలు ప్రతినిధి/ హనుమకొండ** :ఆత్మహత్యలను నివారించడం ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.మంగళవారం ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా ఇండియన్ సైకీయాట్రిక్ సొసైటీ తెలంగాణ రాష్ట్రం వారి ఆధ్వర్యంలో వరల్డ్ సూసైడ్ ప్రీవెన్షన్ డే పోస్టర్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఇతర దేశాలతో పోలిస్తే భారత దేశంలో ఎక్కువ మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆత్మహత్యలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి సెప్టెంబర్ 10న ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఆత్మహత్యల నివారణ, అవగాహన కోసం ప్రపంచ సైకీయాట్రిక్ సోసైటీ తెలంగాణ రాష్ట్ర బ్రాంచ్ వారు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ఆత్మహత్య చేసుకునే వారిని ముందుగానే గుర్తించవచ్చని పదేపదే నిరాశగా మాట్లాడడం, క్షణికావేశానికి లోనవ్వడం, నేనెందుకు పనికిరానంటూ సంబోధించడం, అందరికీ దూరంగా ఉండడం లాంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. ఇలాంటి వారికి ధైర్యం చెప్పడం.. సమస్యకు పరిష్కారం ఉందనే నమ్మకం వారిలో కల్పించేల చూడాలని అన్నారు. డ్రగ్స్ మరియు మద్యపానానికి బానిసలుగా మారిన వారికీ ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు ఎక్కువగా ఉంటాయని, వారిని గుర్తించి సరైన కౌన్సిలింగ్ ఇప్పిస్తే ఆత్మహత్యలు చేసుకోకుండా కాపాడవచ్చని తెలిపారు. ఈ మధ్య చిన్న పిల్లలు కూడా తీవ్ర ఒత్తిళ్లకు గురవుతున్నారని తల్లిదండ్రులు పిల్లలతో సమయాన్ని గడపాలని సూచించారు. వాళ్ల సమస్యలను పంచుకునే ప్రయత్నం చేయాలని చదువులో వెనుకబడ్డారనే ఒత్తిడికి లోను కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఏదైనా సమస్య కనిపిస్తే మానసిక వైద్యుల్ని సంప్రదించి.. తగిన మందులు, కౌన్సెలింగ్ ఇప్పించాలని వివరించారు. ఆత్మహత్యలను నివారించడాన్ని అందరూ ఒక సామాజిక బాధ్యతగా భావించి.. కృషి చేసినప్పుడే ఆచరణ ద్వారా ఆశయ సాధన సాధ్యపడుతుందని పేర్కొన్నారు

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని “ఆదర్శంగా తీసుకోవాలి”

**తరంగాలు ప్రతినిధి:వరంగల్** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ న్యూ శాయంపేటలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ధిక్కార స్వరానికి నిలువుటద్దం,మహిళా లోకానికి స్ఫూర్తి,ధీర వనిత భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను




ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధిరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, వరంగల్ ఎంపి కడియం కావ్య, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్య శారదా దేవి, పి. ప్రావీణ్య,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈగ మల్లేశం ను పరామర్శించిన ఎంపీ డా.కడియం కావ్య

**తరంగాలు ప్రతినిధి /హన్మకొండ** :ప్రముఖ న్యాయవాది ఈగ మల్లేశం సతీమణి అనారోగ్యంతో మరణించడంతో హన్మకొండ కేఎల్ ఎన్ రెడ్డి కాలనీలోని వారి నివాసనికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య నజీర్ దంపతులు వెళ్లి పార్ధివదేహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు

# భారత దేశ అత్యున్నత వ్యక్తి డా.సర్వేపల్లి రాధాకృష్ణ



గొప్ప మహానుభావుడు,
మహనీయుడు డా. సర్వేపల్లి రాధాకృష్ణ
ఉపాధ్యాయ స్థాయి నుండి దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి
అలాంటి మహనీయుని విగ్రహావిష్కరణలో పాల్గొనడం సంతోషంగా ఉంది
మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**తరంగాలు /జఫర్గడ్:** విద్యా ద్వారానే అభివృద్ధి సాధ్యమని విద్య లేకపోతే నేటి పోటీ ప్రపంచంలో బ్రతకలేమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.జఫర్గడ్ మండలం రఘునాథపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహావిష్కరణ విజయ లక్ష్మి భూపాల్ రెడ్డి దాతల కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు తెలివితేటలు, మంచి గుణాలు అలవర్చుకోవాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో స్కిల్స్ లేకపోతే ఎదగలేమని అన్నారు. మేమంతా ప్రభుత్వ పాఠశాలలోనే చదుకకున్నామని ఆనాడు ప్రమాణాలతో కూడిన విద్యను అందించే వారని కానీ ఈ రోజు ఆ పరిస్థితులు లేవని అన్నారు. కేవలం పేద విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా శాఖలో పెట్టుబడులు పెంచి బలోపేతం చేయాలని పేర్కొన్నారు. నేడు గ్రామాలలో తల్లిదండ్రులు పిల్లల చదువుపైనే ఎక్కువగా ఖర్చు చేస్తున్నారని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భారతదేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వారి ప్రధాన ఎజెండాలో పెట్టక పోవడం దురదృష్టకరమని అన్నారు. రాజకీయ పార్టీలకు పిల్లలతో అవసరం ఉండదని ఎందుకంటే వారికీ ఓటు హక్కు ఉండదని వెల్లడించారు. గ్రామ స్థాయిలో చదువుకుంటున్న పిల్లలు కార్పొరేట్ పాఠశాలలో చదువుకునే పిల్లలతో పోటీ పడలేక పోతున్నారని ఆ దిశగా విద్యా ప్రమాణాలు పెంచడంలో ఉపాధ్యాయులు, ప్రభుత్వాలు వెనకబడ్డాయాని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలపైన తల్లిదండ్రులకు నమ్మకం లేకుండా పోయిందని వారికీ నమ్మకం కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సూచించారు. విద్యా, వైద్యంపైన ప్రభుత్వాలు దృష్టి సారించి పెట్టుబడులు పెట్టినప్పుడే పేద వారికీ న్యాయం జరుగుతుందని అన్నారు. అప్పుడే నాణ్యమైన విద్యా, వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆదిశగా పాలకులు, రాజకీయ పార్టీలు ఆలోచించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రఘునాథపల్లి గ్రామానికి నేను మంత్రిగా ఉన్నప్పుడు బీటి రోడ్డు వేసానని, ఇప్పుడు మళ్ళీ ఎమ్మెల్యే గా గెలిచాక వెంకటాపూర్ క్రాస్ నుండి



రఘునాథపల్లి, కొనాయచలం, కునూరు, జఫర్గడ్ వరకు డబుల్ లైన్ రోడ్డు ప్రపోసల్ పెట్టమని త్వరలోనే మంజూరు వస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో అవసరమైన వారికీ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు అవసరం లేదని, గ్రామ అభివృద్ధికి అందరం కలిసి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తీగల కరుణాకర్ రావు మండల అధ్యక్షులు ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాలు ఎల్లయ్య మాజీ ఎంపీపీ గడపక సుదర్శన్ మాజీ జెడ్పిటిసి బేబి శ్రీనివాస్, గుజ్జరి రాజు, అయోధ్య,సుధాకర్ బాబు ,ఎంపీటీసీ ల జిల్లా అధ్యక్షులు ఏడ్ల వెంకటస్వామి మాజీ సర్పంచులు బొమ్మినేని శ్రీదేవి పెద్దిరెడ్డి తాటికాయల అశోక్, స్పోర్ట్స్ పర్సన్ ఎడ్ల వెంకటస్వామి, ఇల్లందుల మొగిలి దానియల్ రాజేందర్,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట** :వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె పోరాట పటిమను, ధైర్య సాహసాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి,రజక సంఘం అధ్యక్షులు మునుకుంట్ల సూరయ్య,మాజీ సర్పంచ్ మాలోత్ వెంకన్న, మాజీ నీటి తిరువా చైర్మన్ తక్కలపల్లి ఉపేందర్ రావు,మాజీ దేవస్థానం చైర్మన్ ఏరుగొండ వేణుగోపాలరావు,మాజీ వార్డు సభ్యులు పిట్టల రాజు,సీనియర్ నాయకులు కక్కర్ల ఆగయ్య,మూల లచ్చయ్య,మునుకుంట్ల రాజేష్,గడ్డల పూర్ణచందర్, నాంపల్లి హరీష్, నిమ్మనబోయిన సదానందం,తాటికాయల కృష్ణంరాజు, గోనే.అనిల్ కుమార్ సామాజిక కార్యకర్త బిట్ల సంపత్, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాల లక్ష్మి గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన

### రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ గా నియమితులైన బాల లక్ష్మి గౌడ్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు గౌడ సంఘం నాయకులు ముద్ద గౌని రాం మోహన్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు రఘు పతి తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి

### డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్** :ప్రస్తుతం వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం తో పాటు వైద్య శిబిరాలు నిర్వహించి సీజనల్ వ్యాధులను అరికట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ సూచించారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పట్టణ ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలను మంగళవారం పరిశీలించారు. అదేవిధంగా సిబ్బందితో సమావేశమై అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించాలని కోరారు.అనంతరం కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తుని ఇంటిని క్షేత్రస్థాయిలో పర్యటించి పలు సూచనలు చేశారు.వ్యాధిగ్రస్తుని ఇంటి ప్రాంతం పరిధిలో చేపడుతున్న ఆంటీ లార్వెల్ ఆపరేషన్ మరియు పైరిత్రం స్ప్రేను పరిశీలించారు. సాయంత్రం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఫాగింగ్ చేయాలని సూచించారు. వైద్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే చేపట్టి జ్వర పిడుతుల నుండి రక్త నమూనాలు సేకరించి మందులను పంపిణీ చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినకుండా తాజాగా చేసుకున్న వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహార పదార్థాలను సేవించాలని తద్వారా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ సదానందం, సి ఓ మోహన్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్యా కళాశాలలో తరగతుల
# ప్రారంభానికి సిద్ధం



### ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**తరంగాలు /నర్సంపేట ఆర్సీ** :ఈ విద్యా సంవత్సరం నుండి నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో తరగతుల ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ అధికారులతో కలసి నూతనంగా నిర్మించిన జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏ బ్లాక్, సి బ్లాక్ భావనాలను, సమకూర్చిన, ఫర్నిచర్, పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాల నిర్వహణ, ఆస్పత్రిలో సేవలందించేందుకు అవసరమైన బోధన, బోధనేతర సిబ్బంది, ఇతర మౌలిక వసతులు, పరికరాలు సమకూర్చుకొని ఈ విద్యా సంవత్సరం నుండి వైద్య తరగతులు,వైద్య సేవలు అందించుటకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ దాస్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, టిజిఎం ఐడిసి ఈఈ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపిలో సభ్యులమై వికసిత భారత్ ను నిర్మిద్దాం

**తరంగాలు ప్రతినిధి /ములుగు:**భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోఈ దేశాన్ని అభివృద్ధిలో, ప్రజ సంక్షేమంలో ప్రథమ స్థానంలో నిలపడానికి భారతీయ జనతా పార్టీలో సభ్యులమై వికసిత భారత్ ను నిర్మిద్దామని బిజెపి నాయకులు,వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పిలుపునిచ్చారు.మంగళవారం ములుగు జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం-2024 ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిజెపి నాయకులు,వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడం ద్వారా ములుగు జిల్లాలోని 9 మండలాలలో బీజేపీని మరింత బలోపేతం చేసుకోవచ్చని, దానికి పార్టీ సభ్యత్వాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.కార్యకర్తల సహకారంతో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లాలోని అన్ని బూత్ లలో విజయవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. సభ్యత్వ నమోదు కోసం 8800002024 నంబర్ కి మిస్ కాల్ ఇచ్చి తద్వారా మీ యొక్క వివరాలు పొందుపరిచి భారతీయ జనతా పార్టీలు సభ్యులు కాగలరు అని అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర సభ్యత్వ ప్రముఖ్ కేవీఎల్ఎన్ రాజు, ములుగు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు సిరికొండ బలరాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, మండల లవన్, కారుపోతుల యాదగిరి గౌడ్, కొమురం ధర్మారావు, దొంతిరెడ్డి బలరాం , వెంకట్ గారు, రవీంద్ర చారి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి ఐలమ్మకు
# ఘన నివాళులు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**మిర్యాలగూడ: వీరనారి చాకలి ఐలమ్మ గారి 39వ వర్ధంతి పురస్కరించుకుని మిర్యాలగూడ హనుమాన్ పేటలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. రజక సంఘం నాయకులు, బీసీ సంఘం ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ యువజన నాయకుడు జలనీల రాజశేఖర్ ప్రసంగిస్తూ, చాకలి ఐలమ్మ విప్లవంలో చూపిన ధైర్యం, సమాజంలో అణగారిన వర్గాలకు అండగా నిలిచిన తీరును వివరించారు. “బాంచన్ దొర నీ కాళ్లు మొక్కుతా” అనే నినాదంతో దొరల గడిలో గడ్డి మొలిపించిన ఘనచరిత్ర చాకలి ఐలమ్మదని రాజశేఖర్ అన్నారు. ఆమె నిస్వార్థ పోరాటం ద్వారా దొరల వందల ఎకరాల భూములను పేదలకు పంచి ప్రజల కోసం చారిత్రాత్మక పోరాటం సాగించారు. ఐలమ్మ సాయుధ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసి దేశముఖాలను కలగడ ఆడించారు. “దున్నేవాడిదే భూమి” అనే నినాదంతో ప్రజలందరికీ న్యాయం సాధించారు అని ఆయన కొనియాడారు.ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై వచ్చే జయంతి నాటికి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రజకులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలన్న వేదికపై ప్రసంగాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో మాజీ రజక సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి దుర్గయ్య, రాష్ట్ర నాయకులు నల్లగంతుల నాగభూషణం, సలికలపురం యాదగిరి, సుధాకర్, జానపాటి రవి,సట్టు సైదులు , కొయిలకొండ నారాయణ, బీసీ నాయకులు జయరాజ్, మురళి యాదవ్, బంటు కవిత తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ విముక్తి ఉద్యమం లో మెరిసిన
## అగ్ని కణమే వీరనారి చాకలి ఐలమ్మ



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ మరియు డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే - బి ఎల్ ఆర్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి పేదలకు పంచిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం ఎంతోమందికి ఆదర్శం. వారి స్ఫూర్తితో ప్రతీ మహిళా ఒక యోధురాలిలా ఈ సమాజంలో ఎదగాలని అని అన్నారు... ఐలమ్మ కుల మత ప్రాంతీయ బేధాలు లేకుండా పేద ప్రజలకోసం నిత్యం పోరాడేవారు వారి మార్గంలోనే ప్రతిఒక్కరూ నడుచుకొని కుల, మత ప్రాంతీయ విబేధాలు లేకుండా పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో పట్టణ రజక సంఘం మిర్యాలగూడ, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.